ChimataMusic.com
Patha Patala Parnasala

# ఒక ఉదయంలో.. నా హృదయంలో

చిత్రం: కల్పన (1977)

పాడినవారు: బాలు

సంగీతం: చక్రవర్తి

గీత రచయిత: వేటూరి

---

పల్లవి:

ఇది నా కల్పన.. కవితాలాపన..ఆఆ..ఆఆ..అ

ఒక ఉదయంలో.. నా హృదయంలో

ఒక ఉదయంలో.. నా హృదయంలో

విరిసిన మందారం.. మెరిసిన సింధూరం

విరిసిన మందారం.. మెరిసిన సింధూరం

ChimataMusic.com
Patha Patala Parnasala

కల్పనా.. అది ఒక కల్పన.. అది నా కల్పన

ఒక ఉదయంలో.. నా హృదయంలో

విరిసిన మందారం.. మెరిసిన సింధూరం

చరణం 1:

తార తారకీ నడుమ ఆకాశం ఎందుకో

పాట పాటకీ నడుమ ఆవేశం ఎందుకో

తార తారకీ నడుమ ఆకాశం ఎందుకో

పాట పాటకీ నడుమ ఆవేశం ఎందుకో

మనిషి మనిషికి మధ్య మనసనేది ఎందుకో

మనసే గుడిగా.. మనిషికి ముడిగా.. మమత ఎందుకో.. మమత ఎందుకో!

తెలియని ఆవేదనే ఆలాపన

తెలుసుకున్న వేదనే కల్పనా.. అది ఒక కల్పన.. అది నా కల్పన

ఒక ఉదయంలో.. నా హృదయంలో

విరిసిన మందారం.. మెరిసిన సింధూరం

చరణం 2:

దివ్వె దివ్వెలో వెలుగు నీ రూపం పొందితే

పువ్వు పువ్వునా మధువు నీ కోసం పొంగితే

దివ్వె దివ్వెలో వెలుగు నీ రూపం పొందితే

పువ్వు పువ్వునా మధువు నీ కోసం పొంగితే

ChimataMusic.com
Patha Patala Parnasala

కవి మనస్సులో ఉషస్సులు కారు చీకటౌతుంటే

మిగిలిన కథలో.. పగిలిన ఎదలో.. ఈ కవితలెందుకో.. కవితలెందుకో!

తెలియని ఆవేదనే ఆలాపన

తెలుసుకున్న వేదనే కల్పనా.. అది ఒక కల్పన.. అది నా కల్పన

ఒక ఉదయంలో.. నా హృదయంలో

విరిసిన మందారం.. మెరిసిన సింధూరం

విరిసిన మందారం.. మెరిసిన సింధూరం

కల్పనా.. అది ఒక కల్పన.. అది నా కల్పన